నమస్తే తెలంగాణ



# మెట్రో ఆధ్వర్యంలో..

సిటీబ్యూరో, జనవరి 26(నమస్తే తెలంగాణ): హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ, హైదరాబాద్ మెట్రో రైల్ లిమిటెడ్ ప్రధాన కార్యాలయాల్లో ఘనంగా గణతంత్ర వేడుకలను నిర్వహించారు. ఆయా కార్యాలయాల్లో ఆదివారం జరిగిన జెండా ఆవిష్కరణలో హెచ్‌ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, హెచ్‌ఎంఆర్‌ఎల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి పాల్గొన్నారు. హైదరాబాద్ అభివృద్ధిలో హెచ్‌ఎండీఏ కీలక పాత్ర పోషిస్తుందన్నారు. విశ్వనగరంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దేందుకు అధికారులు సిద్ధం కావాలని మెట్రోపాలిటన్ కమిషనర్ సర్ఫరాజ్ అన్నారు. మెట్రో ఎండీ ఎన్వీఎస్ మాట్లాడుతూ.., నగరంలో మెట్రో విస్తరణ పనులు మొదలైన నేపథ్యంలో ఇంజనీర్లు హైదరాబాద్ మెట్రోకు పునరంకితం కావాలన్నారు. నూతన శక్తితో హైదరాబాద్ అభివృద్ధి కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు.

27/01/2025 | Hyderabad | Page : 4
Source : https://epaper.ntnews.com/